# నీలిమబ్బులు

డా॥ బోయ జంగయ్య



ఆ ఇంటి ఎదురుగా సి.సి. రోడ్డుంది. ఇంటి ఆవరణలో పూల చెట్లున్నాయి. అప్పుడే బయటినుండి వచ్చి తన మోపెడ్‌కు స్టాండు వేసి, లోపలికి వస్తున్న పూజితతో ''అన్నయ్య నిన్ను ఇండియా పంపి పొరపాటు చేసిండేమో'' అంది సావిత్రి.

''అదే విషయాన్ని మీ సోదరునితో చెప్పు మరి. అందరు తమ పిల్లలను పై చదువులకోసం విదేశాలకు పంపుతుంటే ఈయనేమో స్వదేశానికి పంపె'' అంటూ తన నిరసనను అదో మాదిరి అడుగులు వేయడం ద్వారా ప్రదర్శించింది పూజిత.

''తెలుగు మాతృభాషను, భరత నాట్యమును బతికించాలట'' అంటు చెప్పులను స్టాండు వద్ద వదిలి టవలందుకుని బాత్‌రూమ్ వైపు నడిచింది. సావిత్రి తలనిండా ఆలోచనలు కదిలినాయి. అవును అన్నయ్యను ఏ డాక్టరో, ఇంజనీరో చదివించక ఎందుకు ఇట్లా చేసినట్టు? అమెరికాలో స్థిరపడడం వల్లా అక్కడి సంస్కృతితో విసుగు చెంది తనతో అన్న మాటలు గుర్తొచ్చినాయి. ఇక్కడి సంస్కృతి అంత ఆరోగ్యమైంది కాదు. ఇక్కడి పిల్లలు చెప్పు చేతుల్లో వుండరు. విచ్చలవిడిగా తిరిగే ఇక్కడి యువతీయువకులతో మన పిల్లలు కలిసి తిరగడం వల్లా వాళ్ళలాగ వీళ్లూ తయారవుతారు. అందుకని ముందే జాగ్రత్తపడితే బాగుంటుంది. అన్నపుడే అనుకున్నది వున్న ఒక్క అమ్మాయిని అక్కడ చదివించడం ఇష్టం లేదని. ''చెల్లెమ్మా ఎలాగో ఇంత పెద్ద ఇంట్లో నీవు ఇద్దరు పిల్లలేగా వుండేది. మిలటరీ డ్యూటీస్. పూజితను నీ దగ్గరే వుంచుకో ఇక్కడే. మన చదువులే చదువుతుంది. అత్తయ్య కాఫీ'' అంటూ టవల్‌తో ముఖాన్ని అద్దుకుంటు వచ్చి నిలుచుంది పూజిత. ఆ మాటతో సావిత్రి ఆలోచనలు తెగిపోగా వంటింటి వైపు నడిచింది.

''శ్రీధర్ కూడా స్కూల్ నుండి రానట్టుంది''

''స్కూల్ అయిపోతే క్రికెట్ లేదూ. అటుపోవాలి'' అంది సావిత్రి. ఆ మాటలో వెటకారం ధ్వనించింది. కొంత సేపటి తరువాత, పొగలు కక్కే కాఫీకప్పులతో వస్తున్న సావిత్రికి ఎదురెళ్ళి ఓ కప్పుని అందుకుంది. ఇద్దరు కాఫీకప్‌లను ఖాళీ చేసింన్రు.

డోర్‌బెల్ మోగింది. సావిత్రి వెళ్ళి డోర్ తీసింది. ''అమ్మా స్టార్ కనెక్షన్ డబ్బులు'' అంటూ రశీదు బుక్ తీసాడు. డబ్బులు తెచ్చి ఇచ్చింది సావిత్రి. ''అసలు ఈ స్టార్ కనెక్షన్ తీసేయాలి'' అనుకుంటూ ''మరీ ఈ విదేశీ విచిత్రాలను మన నట్టింట్లో చూస్తూ వాటినే అనుకరిస్తున్నం లేకపోతే ఈ లవ్‌లెక్కడివి'' అంది సావిత్రి సీరియస్‌గా.

''ఉన్నాయి మీ తాత ముత్తాతల కాలం నుండి వున్నయి. ఇంకా అంతకంటె ముందునుండి కూడ వున్నయని మన ప్రాచీన సాహిత్యంలో రాయబారం, మేఘ సందేశం అవన్నీ ఏమిటీ తల్లీ''

''అవన్నీ కట్టుకథలు, వట్టి కల్పితాలు'' అంది సావిత్రి.

''అయితే వాటిని మనం ఎందుకు పాఠ్యాంశాలుగా చదవాలి. చదివే వారి మనస్సు మీద వాటి ప్రభావం ఉండదా? మాట కూడ మత్తు మందులాంటి దత్తయ్య'' పూజిత ఓ కన్ను మూస్తు తెరుస్తు అంది.

''ఎంతైనా మన సంస్కృతి చాలా సాదసీద సంస్కృతే బయటి దేశాల సంస్కృతి లాగ బరితెగించిందైతే కాదు పూజ''

''ఏ విషయంలో'' సావిత్రి ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగింది పూజిత.

''ఏ విషయంలోనైనా మనం ఎన్నో కట్టుబాట్లను పాటిస్తాం. వాళ్లూ?'' అడిగింది సావిత్రి తన కుడిచేతిని గాలిలో కదిలిస్తు.

''అవును ఒక్క స్త్రీకి ఐదుగురు భర్తలు. వంతులవారి కాపురాలు! ఓ కట్టుబాటే మరి'' అంది పూజిత నవ్వుతు. ''నువ్వు ఏమైనా చెప్పు వాళ్ల తీరే వేరు. ఎత్తు చెప్పులు, పొట్టి లంగాలు, దాచి వుంచవలసినవి ప్రదర్శిస్తారు'' అంది సావిత్రి.

''అట్లా ఎప్పటినుండో మన దగ్గరా వుంటున్నాయని అజంతా చిత్రాలను చూస్తే తెలుస్తుంది'' అంది పూజిత నవ్వు ముఖంతో.

''అదీ వాళ్ల దగ్గరునుండి వచ్చిందే'' అంటూ చెంపకు చేయి ఆనించి లోతుగా శూన్యంలోకి చూస్తూ అంది సావిత్రి.

''మన దగ్గర దేవతలు, దేవకన్యల మాటేమిటి? రంభ, ఊర్వశి, మేనకల సంగతి? వాళ్ల బొమ్మలను అర్థనగ్నంగా చూస్తలేమా?'' అని అడిగింది పూజిత అద్దం దగ్గరికి వెళ్ళి తన ముఖాన్ని చూసుకుంటూ.

''ఎక్కువ మాట్లాడి లాభం లేదని, నిన్ను అన్నమయ్య తెలుగు చదివించి గూడ పొరపాటే చేసిండే'' కుర్చీకి తలానిస్తూ అంది.

''నిజమెప్పుడు నిష్ఠూరమే'' అంటున్నపుడే, కూరగాయల బండి వాడి కూత వినిపించింది. సావిత్రి బండి దగ్గరికి నడిచింది.

* * *

సావిత్రి...

అంతా బాగున్నారని తలుస్తు. ఇక్కడ క్షేమం. అమ్మాయిలు బాగ చదువుకుంటున్నారా. రాధిక ఎలా వుంది. మీ అన్నయ్య ఫోన్ చేస్తున్నడా? ఈ లేఖతో పదివేల డిడిని పంపుతున్న. రాధిక ఏదో ఎక్స్‌కర్షన్ వెళ్ళాలి అని రాసింది. పంపించు. బాగా చదువమను. ఇంకో సెమిస్టర్ అయితే పూర్తి అవుతుంది. మంచి ఫ్యూచర్ వుంటుంది. చిన్నోడు ఎలా వున్నడు. వాన్ని ఎస్సెస్సీ కాగానే ఏదేని రెసిడెన్షియల్ కాలేజీలో చేర్పిస్తే బాగుంటుందేమో ఆలోచించు. నాలాగ అడవిలో బతికేదివుండదు. ఇంట్లో నీకు వినడు. చిన్నప్పుడే నీవు రాసుకోర అని మొత్తుకుంటే రబ్బర్‌తో పలక మీద రాస్తున్నట్లు నటిస్తు, కనిపించడం లేదు అన్నడు కదా? అంతటి నటుడువాడు. ఎప్పుడు వాన్ని కనిపెడుతుండు. పూజను అడిగాను అని చెప్పు. ఆరు నెలలు అయింది కదు రాక. త్వరలోనే వస్తాను- ఉంటా.

నీ-గోపాల్‌రావు

కొంతసేపు భర్త జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది. పిల్లలను పిలిచి ఉత్తరం చూపించింది. వాళ్లు ఆసక్తిగా ఉత్తరాన్ని చూస్తూ వున్నరు.

''అంతా తన బిడ్డ గురించే'' అంటూ రాధికకిచ్చింది. రాధిక అపురూపంగా అందుకుంటే అయినా తమ్ముని గురించే ఎక్కువ రాసాడులే అంటూ అప్పుడే అక్కడి కొచ్చిన శ్రీధర్‌కు ఇచ్చింది.

''ఏంటటా'' అని అందుకుంటు. ''నేను చదవక్కర్లేదు. వాడు ఆటలాడుతున్నడా? చదువుకుంటున్నాడా? బాగా చదివించు అని రాసినాడే'' అన్నడు తల్లి ముఖంలోకి చూస్తూ. ఉత్తరం చదవకుండానే తిరగేస్తు ''మనం పాఠాలు కూడ అంతే ఓ సారి వింటే చాలు, చదివే అవసరం వుండదని మీ అందరికి తెలుసనుకుంట'' అంటూ అందరి వైపు చూశాడు. ఆ చూపులో ఓ మాదిరి ధీమా మెరిసింది.

''తమ్ముడు ఈ సారి ఎస్సెస్సీ''అంది రాధిక ఏదో వార్నింగ్ ఇచ్చినట్టు చూస్తూ.

''కత్తికి దోసకాయ అయినా అంతే గుమ్మడికాయైనా అంతే అన్న విషయం మనలో చాలామందికి తెలియదు పాపం'' అన్నడు.

* * *


''అమ్మ ఈ రోజు 'మౌంట్ ఓపెరా'కు మా క్లాసు వాళ్ళం వెళుతున్నాం కొంత పాకెట్‌మనీ వగైరా దయచేస్తే'' అంది బ్రష్ చేస్తూ.

ఈలోపు అక్కడే సింక్ దగ్గర ముఖం కడుగుతున్న శ్రీధర్ కల్పించుకుంటూ ''నేను రావచ్చా అక్కయ్య'' అన్నాడు.


''గోల్కొండ ఖిల్లా అనుకున్నవా సామి చూడడానికి'' అంది ఓ మాదిరిగా.

'తు...' అని నోట్లోని నీళ్లను తుపుక్కున ఉమ్మించిండు.

''ఎందిరో సౌండ్‌లో ఏదో తేడావ ఉంది వల్లు పగుల్తది'' అంది సీరియస్‌గా.



## ఆత్రేయ - అద్దె ఇల్లు



ఆత్రేయ అరవై నాలుగో పుట్టినరోజు వేడుకలు మద్రాసు ప్రెసిడెంట్ హోటల్లో **1983** మే **21**న వైభవంగా జరిగాయి. ఆ వేడుకల్లో ఆయనో తమాషా విషయం చెప్పారు. మద్రాసులో ఆయన ఎంతో కష్టపడి కట్టుకున్న స్వంత ఇల్లు తరువాత కాలంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమిళ దర్శకుడు దొరైకు అమ్మేశారు. తరువాత రెండు అద్దె ఇళ్లు మారారు. ఈ పుట్టినరోజు నాటికి ఆయన వుంటున్న అద్దె ఇల్లు, గతంలో ఆయన దర్శకత్వంలో వాగ్దానం సినిమా తీసినప్పుడు ఆత్రేయ ఆఫీసుగా వాడుకున్నదే. చిత్రంగా ఇన్నేళ్ల తరువాత మళ్లీ ఆ ఇంటికే అద్దెకు వచ్చి చేరారు. ఆనాటి ఆ వేడుకల్లో మరో విశేషం భారవి చెప్పిన అన్నమయ్య హరికథ. ఆరోజు ఆ హరికథ విన్నవాళ్లంతా ఆనందంతో పులకించిపోయారు. భారవి అప్పట్లో ఆత్రేయకు సహాయకునిగా వుండేవారు.

బయట హారన్ మోగాంది. ''అదిగో మినీ బస్సు వొచ్చేసిందే, అమ్మ నీదే ఆలస్యం అంటూ లేచి. డ్రెస్సింగ్ టేబుల్ వైపు నడిచింది. వెనకాలే పర్స్‌తో తల్లి నడుస్తు ఎంతకావాలని అడిగి తప్పని మెడకోలం అంటూ' ''పూజా జర అమ్మకు చెప్పవే. నీవు తెలుగు పండిట్ కదా ద్రౌపదికి ఎందరో'' అంది వ్యంగంగా.

''ఐదొందలట అత్తయ్యా'' అంది పూజిత. రాధిక వైపు ఇంకెంతన్నట్టు ఓరగా చూసింది. సరసంగా నవ్వింది.

''హైదరాబాద్‌కు దగ్గరె ఐదొందలా'' అంటూ ఎదమీద చేతులుంచుకుని చూస్తు పర్సు విప్పుకుని పట్టుకుంది సావిత్రి.

''మాయమ్మ మంచిది'' అంటూ పర్సులోని ఐదువందల నోట్ అందుకుని తన పర్సులో వేసుకుని పరుగులాంటి నడకతో బయటికి నడిచింది. సావిత్రి రాధిక వెళ్ళిన వైపు చూస్తూ వరండాలో కూర్చుండి పోయింది. శ్రీధర్ టీవి వైపు నడిచాడు. పూజిత వచ్చి అత్తపక్కన కూర్చుంది. ''పూజా! రాధిక హద్దులు దాటకుండా కాస్త అదుపులో ఉంచవే. రోజు రోజుకు ఖర్చును పెంచుతుంది. వేళకు ఇంటికి రావడం లేదు. సెలవురోజుల్లో ఇంటి పట్టున వుండనే వుండదు. బట్టలు వేయడం గూర్చి చెప్పాలంటే నాకసలు నచ్చదు. పెళ్ళీడుకొచ్చిన అమ్మాయిలు ఎలా వుండాలి'' అంది ఆయాసంగా.''మరీ వంటికి హత్తుకొనా? మోకాళ్ళపైనా'' అంది మళ్ళీ తానే.

''హైద్రాబాద్ కూడా అమెరికాను మించిపోయింది. మీ చాదస్తాలు కానీ కాలం మారిపోయింది మొన్న టీవిలో చూడలేదా అత్తయ్యా ఆడమగ ముద్దు పెట్టుకున్న తప్పు లేదని'' తేల్చి చెప్పింది.

''ఏం కాలమో అమ్మా! మాకాలంలో ముట్టుకుంటేనే తప్పుండె. ఇప్పుడు ముద్దాడితే తప్పేలేదట'' హవ్వ అంటూ నోరు మూసుకుంది.

''అది వొదిలేసెయ్యి కుష్బు చెప్పిన సంగతి! దాన్ని సమర్ధించిన సానియా. అదంతే కాలం తెచ్చే మార్పులను ఎవరు ఆపలేరు''

''బరితెగించిన మాటలు.. అవి అనుకునే మాటలేనా?'' తెరుచుకుపోయిన నోటి మీద వేళ్ళేసుకుంటూ అంది.

''అవును బరితెగించిన మాటలే మరి వాటిని మన పండిత వర్గం సమర్ధించిన సంగతి మీడియాలో చూడలేదా? అంతేకాదు కుంతి, మత్స్యగంది తన సంగతిని గుర్తు చేసిన సంగతి వినలేదా?'' అంటూ ప్రశ్నార్థకంగా చూసింది పూజిత.

''ఏమో మనం చూడబోయినమా?'' అంటూ కొంగును తలచుట్టూ కప్పుకుంది.

''చూడాలనా, వింటే చదివితే తెలవగలదంటావా?''

అందరు భోజనాలు ముగించి తమ గదుల్లోకి వెళ్ళి మంచాల మీద ఒరిగి నిద్రలోకి జారుకున్నారు.

గేటు ముందు బస్సు ఆగిన శబ్దం ! కాసేపటి తరువాత గేటు చప్పుడు. పూజిత వెళ్ళి గేటు తీసింది. ఎదురొచ్చిన రాధిక హాల్లోకి రాగానే ''ఏంటీ కండ్లన్ని ఎర్రబారినయి'' అని అడిగింది.

''ఉష్'' అని దగ్గరికి నడిచి చెవు దగ్గర నోరుంచి స్విమ్మింగ్‌పూల్‌లో ఈత నేర్చుకున్న. మా క్లాస్‌మెట్ ఒకడు నేర్పిండులే వాడు ఒట్టి బెలూన్ గాడు ఈత నేర్పింది తక్కువ''


''అంటేఅన్నట్టు'' చూసింది కుతుహలంగా

''ఎట్లాగో చేతులమీద పట్టుకున్నానని అంతటా తాకుతూ సకిలించాడు. నీళ్లల్లో తాకేది కనిపించదు, గాని వాడు ఇగిలించేది అందరు చూస్తారు కదా. భలే సిగ్గేసింది. కాని తప్ప లేదు'' పూజిత మౌనంగా నవ్వుతూ బెడ్ రూమ్ వైపు నడిచింది. వెనకాలే రాధిక.

* * *

ఆ రోజు రాత్రి చాలా పొద్దుపోయింది. అక్కడంతా నిశ్శబ్దం చోటు చేసుకుంది. గేటు చప్పుడు కాగానే పూజిత వెళ్ళి తెరిచింది. రాధిక లోపలికి వచ్చి ''అమ్మా పడుకుందా'' అనడిగింది తక్కువ స్థాయి గొంతుతో.

''నీకోసం ఎదురుచూసి, తలనొస్తుంది అని అమృతాంజనం రాసుకుని ఇప్పుడే నిద్రలోకి వెళ్ళినట్టుంది. ఏంది ఇంత రాత్రి?మోపెడ్ ఏది''



అని అడిగింది పూజిత అంతే స్వరంతో.

''చెప్పే పోయానుగా మా క్లాస్‌మేట్ పుట్టినరోజని బండి వాళ్ళింట్లోనే వుంది'' అని అంది ముఖమంతా చెమటలు చిమ్ముకురాగా.

''ఏంటి ఓ మాదిరి వాసన'' విస్తుపోతు అడిగింది పూజిత.

''ఆ గురుడు పబ్‌లో చాంపెన్ పొంగించిండు. అందరి మీద చిల్లింది'' అంది మౌనంగా నవ్వుతూ. ఆ చూపులో తృప్తి మెరిసింది.

''అత్తయ్యకు తెలిస్తే ఇంకేమున్నదా కొంపలంటుకు పోతయి. మామయ్యకు ఫోన్. వెంటనే మార్షల్ కోర్టులో విచారణ''

''వాడు బాగా ఉన్నోడు. పైసలు మంచినీళ్లే! అవును పూజిత ఈ బోయ్స్‌కు సందు దొరికితే చాలు స్పర్శ కోసం ఎంత తహతహలాడుతరో!'' అంటే అక్కడ జరిగింది తలుచుకుని సిగ్గును ప్రదర్శించింది.

''షు..పద'' అంటూ పిల్లుల్లాగా తమ గదిలోకి నడిచారు.

మరునాడు బోగీపండుగ. సావిత్రి కల్లాపు చల్లింది. పూజిత ముగ్గు పరిచి రంగులు నింపింది. వాకిలంతా కళకళగా వుంది. రాధిక కళ్ళు నలుపుకుంటూ వచ్చి నిలుచుంది. సావిత్రి రాధికను ఎగాదిగా చూస్తుంటే '' ఏమనకు అత్తయ్య ఈ రోజు పండగ కదా'' అంది వానలో ఎండొచ్చినట్టు నవ్వుతూ అదోలా చూస్తూ. ఆ చూపులో వరుసలు సరస మాడుతున్నయి.

అమ్మ ఏమి అననందుకు మనస్సును కుదుట పర్చుకుంటు లోపలికి నడిచి బ్రష్ అందుకుని బాత్‌రూమ్ వైపు నడిచింది రాధిక. సావిత్రి కాళ్లు చేతులు కడుక్కుని వంటింట్లోకి నడిచింది. పూజిత గేట్ పక్కన వున్న మల్లె చెట్టు పూలు తెంపుతు వుంది.

''హరిలో రంగా హరి'' అంటూ హరిదాసు వచ్చి వాకిట్లో చిడుతలను మోగిస్తున్నపుడు, చప్పుడు విన్న సావిత్రి బియ్యం తెచ్చివేసింది. ఆశీర్వాదపు పలుకులు పలుకుతు పక్కగేటు ముందుకు నడిచిండు. సావిత్రి గేటువేసి లోపలికి నడిచింది. ఎదురొచ్చిన శ్రీధర్ తనకు క్రికెట్టు కావాలని మౌనంగా సౌగ చేసిండు.



* * *

హాల్లో సీలింగ్ ఫ్యాన్ తిరుగుతుంది.

చందర్‌రావు, ఆయన భార్య దేవకి, పక్కపక్కన్నే కూర్చున్నరు. సరిగ్గా వాళ్లకు ఎదురుగా గోపాల్‌రావు, సావిత్రి కూర్చున్నరు. రాధిక కిటికి పట్టుకుని నిలుచుంది, ఆమెకు ఎదురుగా పూజిత ఓ స్టూల్ మీద కూర్చుంది. నీటిలో రాయి విసిరినట్టు ''వాడెవడో చెప్పి చావు. మా మర్యాదలు మంట కలపడినికి మా కడుపున పుట్టినవు'' అంది రాధిక వైపు చూస్తూ సావిత్రి.

''అంతేకదా'' అన్నట్టు చూసాడు గోపాలరావు. అప్పుడు ఆయన మీసాలు ఆయనకే గడ్డిపోచల్లా కనిపించినయి.

''సావిత్రి అసలు ఆ అబ్బాయి ఎవరో కనుక్కో ఈ రోజుల్లో ఇది మాములే'' అన్నడు గోపాల్‌రావు.

''అదే చెప్పమను'' అంది సావిత్రి ముక్కపుటలు విప్పుకుంటు వుండగా.

''అదెందుకు చెబుతది నేను చెపుతను గదా'' అంటూ శ్రీధర్ లోపలినుండి సెల్‌ఫోన్ తీసుకొచ్చి, మామయ్యకు అందించిండు. దానిలో ఓ ఫోటో, అతని పేరు, సెల్ నెంబర్ వుంది. శ్రీధర్ నెంబర్ నొక్కి 'హాలో' అన్నడు.

''హాలో శివ ఇయర్'' అన్నది అవతలి గొంతు.

''నేను శ్రీధర్. మళ్లీ చేస్తాను'' అంటూ సెల్ ఆఫ్ చేసిండు.

''రాధిక, ఎవరు ఈ శివా'' రాధిక వైపు చూస్తూ అడిగిండు చందర్‌రావు. రాధిక మాట్లాడలేదు. గోళ్ళు గిల్లడం ఆమె వంతయింది. పూజిత కల్పించుకుని ''శివారెడ్డిని రాధిక క్లాస్‌మేట్ అనుకుంట'' అంది పూజిత.

''అంటే ఇద్దరు. కలిసే ఈ నాటకం ఆడుతున్నారన్న మాట. బాగా చదువుకున్నదానివి బారిగుణం కలిసి వుంటావనుకున్న నా ఇంటికి నిప్పంటుకున్న చూస్తూ కూర్చున్నవన్న మాట'' అంది వెటకారంగా సావిత్రి. అప్పుడు కళ్ళు కాలువలైనవి.

''అత్తయ్య నాకస్సలు తెలువదు. అప్పుడప్పుడు సెల్‌కు కాల్ చేస్తుంటే, నేను ఎత్తినపుడు చూసినా''

''చూసినవు. ఎవరు ఏంది తెలుసుకోనక్కర్లేదా? ఇన్నేండ్లు నిన్నెట్ల కంటికి రెప్పలా కాపాడుక రావొచ్చు'' అంది బాధగా, గుండెలో దుఃఖం సుడులు తిరుగుతు వుంటే అనుచుకుంట భర్త వైపు భయంభయంగా చూస్తు.

మరీ అట్లనకు అత్తయ్యా. అడిగాను. అడిగితే రాధిక క్లాస్‌మేట్‌నే అనేవాడు. ఈలోపు ఆమె వచ్చి సెల్ తీసుకుంటూ'' పూజిత ఒకరి ఫోను ఇంకొకరు మాట్లాడొచ్చా అని చురకలు వేసేది. నేనేం చేసేది'' అంది పూజిత ఇబ్బందిగా ఫీలవుతూ.

''ఎవరు ఏం చెయ్యరు, మా చావేదో మేమే చస్తాం'' అని కొంగు ముఖాన కప్పుకుని ఏడుపు మొదలుపెట్టింది.

''రాధిక ,అతను ఏ కులమో మరి మనమేమో, ఆ విషయం ఆలోచించినవా!'' అడిగాడు చందర్‌రావు రాధిక మాట్లాడలేదు.

''ఎందుకు ఆలోచించదు. అన్ని ఆలోచించే మొదలుపెట్టింది. నాన్న ఇక్కడలేడు ఎప్పుడోగాని రాడు. వున్న పిచ్చి ముండకు ఏం తెలవదు అనె, అది ఆ పని చేసింది'' అంది సావిత్రి ముక్కును కొంగుతో తుడుచుకుంటూ.

''బావగారు, ఆ బాబు తాలుకు వారిని కలిసి మాట్లాడుత. ఏం బాధపడకండి. ఈ రోజుల్లో కులం మతం ఎవరు పట్టించుకున్నరు. మీరు దేశాన్నే ప్రేమించేవాళ్ళు. ఒక కులం, ఒక మతమని వుండదు కదా నేను చూసుకుంటకదా'' ఎన్నడు కంటతడి ఎరుగని గోపాల్‌రావు కనుకొలుకుల తడిచూసి సావిత్రి గోడుగోడున ఏడ్చింది. ఆ రోజంతా ఆ ఇంట్లో ఓ మాదిరి ఉదాసీనత పరుచుకుంది.

దేవకి, సావిత్రి డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నరు. రాధిక కిటికి దగ్గర ఏడుస్తు నిలుచుంది. శ్రీధర్ డిన్నరు తీసుకుంటున్నాడు.

''మీరు కూడ తినండి అత్తయ్య'' అంది పూజిత. నాకు ఆకలిగా లేదంది సావిత్రి.

''దేవకి మీ అన్నయ్య మీసం మీద చేయివేస్తే నా తొడ వణికేది. కనుగుడ్లు పూర్తిగా తెరిస్తే నా కళ్ళు బైర్లు కమ్మేది. ఆయన కడుపున పుట్టిందేమో ఆయన్ను పూర్తిగా మరిచిపోయి కులంగానోని వెంట పడిందది'' అంది ఎగిసి వస్తున్న దుఃఖాన్ని అనుచుకుంటూ.

''దేవకి వయసొచ్చిన పిల్లను చూసి మస్తుగ వెంట పడతరు. అంతమాత్రాన ఎవనికి పడితె వానికి'' ఆగింది సావిత్రి.

''మనస్సు పారేస్తరంటవు అంతేనా?'' అంది పూజిత.

కోపంగా చూసింది సావిత్రి. ఎన్నో చేతులతో తనను చంపడానికి వస్తున్నట్టే కనిపించింది పూజితకు.

చేతులు జోడించి ''అత్తయ్య ఇప్పుడేం కొంప మునిగిందని తనకు నచ్చిన వాన్ని ప్రేమించింది. మనం వానికే కట్టబెడితే పాయే!''

''అట్లనే నీవెవరిని ప్రేమించావో చెప్పమ్మా నిన్ను కూడా వానికిచ్చి కట్టబెట్టి చేతులు ముడుచుకుని కూర్చుంటం'' అంది వెటకారంగా. దేవకి కలగజేసుకుని ''ఊర్కోవే మధ్యన నీవోటి. ఆమె బాధపడుతుంటే'' అని కసిరింది.

''నాటి నుండి నేటి వరకు ఈ ప్రేమకథలింతే. ప్రేమికులు బాగానే వుంటరు వాళ్ళ వాళ్ళ తాలుకు వాళ్ళేమో ఏడుస్తూ ఉంటరు''

''మీరు విన్నా వినకున్న నేనో సత్యం చెపుత. మేమంటే చదివి ప్రేమలో పడుతున్నం. మరి పక్షులు? పశువులు? ఏ ప్రాణియైన ఏదో లోపమున్నదట'' అంది పూజిత ఓ తత్వవేత్తలాగ.

''మనం మనుషులం మనకు బుద్ధి, జ్ఞానం వుంది'' అంది సావిత్రి.

''మనస్సు కూడా వుంది దానికి ఆలోచనలు వుంటయి'' అంది పూజిత రెండు చేతులు జోడిస్తూ.

''నీవు ఎక్కువ మాట్లాడి అత్తయ్యకు కోపం తెప్పియ్యకు నోర్ముయ్యి'' అంది దేవకి.

* * *

''డ్యాడీ వీరు చందర్‌రావు గారు యుఎస్‌లో వుంటున్నరు'' అంటూ పరిచయం చేశాడు శివ.

ఒకరికొకరు నమస్కరించుకుని కరచాలనం చేసుకున్నారిద్దరు. ''కూర్చొండి'' అని కుర్చీ చూపించాడు రాంరెడ్డి ఇద్దరు కూర్చున్న తరువాత చెప్పండి అన్నడు రాంరెడ్డి.

''శివ చెప్పి వుంటడు. మా మేనకోడల్ని శివ ప్రేమించిండు. పెళ్ళి విషయం మాట్లాడ్డానికొచ్చిన''

''మీపేరు చందర్ రావు నా పేరు రాంరెడ్డి ఎట్లా కుదురతది'' అన్నడు వెటకారంగా.

''ఇప్పుడు అవన్నీ కులాలు ఎవరు ఆలోచించం మీరేమో ఆలోచిస్తున్నరు సార్'' ముఖాన చిరునవ్వు పూయిస్తు.

''మీరు ఆలోచించడం లేరేమో మాకు ఆ పట్టింపు వుంది'' కొడుకు వైపు చూస్తూ '' ఏం రా ఈ నాటకం..? ప్రేమ ఏమిటి? పెళ్ళి ఏమిటి? ప్రేమించడానికి మన కులంలో ఆడపిల్లలు లేరా'' అని కళ్ళు పెద్దవి చేసిండు. శివ ఏం మాట్లాడలేదు.

''చెప్పురా చెప్పు నాన్నగారు అడుగుతున్నరు కదా చెప్పు'' అంది తల్లి తలుపు దగ్గర నిలుచుని కొంప ముంచినావా అన్నట్టు చూస్తూ.

''అదంతే అమ్మా ప్రేమించినంతే'' మొమాటం లేకుండా అన్నడు.

''మేం ఒప్పుకోం మనసు మార్చుకోవల్సిందే.

''అమ్మ నీ పాలు తాగి పెరిగిన నేను ఓ ఆడపిల్లకు మోసం చేయలేను. రాంరెడ్డి కొడుకుగా మరో తండ్రికి కన్నీరు తెప్పించలేను. మీరు ఒప్పుకుని తీరాల్సిందే'' నేలను చూస్తూ అన్న మాటల్లో పట్టుదల వుంది.

''రెడ్డి గారు ఆలోచించండి అమ్మాయి తండ్రి అసలే మిలటరీ కెప్టెన్''అన్నడు చందర్‌రావు.

''అంటే బెదిరిస్తున్నవా? ఎవరు తక్కువలేరిక్కడ'' అన్నడు రాంరెడ్డి ఎగిసివచ్చే కోపాన్ని దిగమింగు కుంటూ.

''మీరు పొరపాటుగా అర్థం చేసుకున్నారు. మిమ్ములను ఏదో చేస్తడని గాదు తన కూతురినే కాల్చిపడేస్తడు''

''కాల్చుకొమ్మను దానికి మేం ఏంచేస్తాం'' అన్నడు తెగేసినట్టు.

''నిదానంగా ఆలోచించండి మళ్లీ కలుస్తా'' అంటూ లేచిండు చందర్‌రావు. రాంరెడ్డి లేవనుగూడ లేవలేదు. చందర్‌రావును కారు వరకు సాగనంపి వచ్చిండు శివ. కాసేపు ఎవ్వరు మాట్లాడలేదు నిశ్శబ్దం ఆవరించింది.


''అసలు ఏమనుకుని ఈ పని చేసినావుర. ఈ ఇంటికి పరువేమీలేదనుకున్నావా?'' అన్నడు తండ్రి శివను గుడ్లురుముతు చూస్తు.

''వాళ్లు పరువుగల వాళ్ళే. ఇపుడేమి చెయ్యాలో చెప్పండి. విజయవాడ కాలేజీలో నరికేసినట్టు నేను నరికేయనా లేక హైదరాబాదులో లాగా యాసిడ్ ముఖం మీద పోయనా. ఏం చేయమంటారు? ఒక వేళ అట్లా చేయమంటే చేస్త. తరువాత జైలు, ఆ తరువాత ఉరికంబం? ఆలోచించండి. రేపటివరకు మీరు ఏం చేయదలుచుకున్నరో, నేను ఏం చేయాలో చెప్పండి'' అని చరచర అక్కడినుండి వెళ్ళిపోయిండు.

తల్లి తండ్రి గుడ్లప్పగించి చూస్తుండిపోయి కాసేపటి తరువాత తల్లి ఇంట్లోకెళ్ళి మంచినీళ్లు తెచ్చి రాంరెడ్డికి ఇచ్చి, తాను తాగి సోఫాలో చతికిలబడి ''ఏం చేద్దాం అంటరు'' అని అడిగింది భర్తను భయాన్ని అణిచిపెట్టుకుంటూ.

''రేపటివరకు టైం వుందిగ చూద్దాం'' అన్నడు నింపాదిగ. కాని మనస్సులో ఆందోళనకు గురి అవుతూనే వుంది.

ఆ రాత్రి శివ ఇంటికి రాలేదు. తల్లి దండ్రులిద్దరికి నిద్ర రాలేదు. ఇళ్లంతా బోసిపోయినట్టుంది.






## నా ఇల్లుతో నాగయ్య కష్టాలు

అవరిండియా పతాకంపై నాగయ్య 1953లో నా ఇల్లు అనే సినిమా తీశారు. సినిమా నిర్మాణం చివరికి వచ్చేసరికి ఆయన ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో కూరుకుపోయారు. అప్పుడు విజయాధినేతలు నాగిరెడ్డి - చక్రపాణి ఆయన్ని ఆదుకుని ఒడ్డున పడేశారు. కానీ, ఆ సినిమా ఘోర పరాజయం పాలయ్యింది. ఇంతకీ ఆ సినిమా ఇంగ్లీషులో వచ్చిన ది వే ఆఫ్ ఆల్ ఫ్లెష్‌కు నకలు. హిందీలో వచ్చిన ఖజాంచీకూడా ఆ సినిమాకు అనుకరణే. నా ఇల్లు సినిమాలో టైటిల్స్ తమాషాగా వస్తాయి. ఒక పాప కెమెరాముందుకు వచ్చి ప్రేక్షకులకు నమస్కరించి తారలు, సాంకేతిక నిపుణుల పేర్లు చూపిస్తుంది. ఆ పాప దువ్వూరి అన్నపూర్ణ. విజయావారి చంద్రహారంలో చిన్నప్పటి చంద నరాజుగా వేసిన అమ్మాయి.

''ఏమండి మిలిట్రీవాడు ఎవరిని చంపినా పోలీసులు పట్టించుకోరా?'' అని అడిగింది భార్య.

''ఎందుకు పట్టించుకోరు. మనిషిని మనిషి చంపితే నేరమే కదా?'' అననైతే అన్నడు కాని మిలటరీ వాళ్ల లట్ ధమాక్ గాళ్లన్న విషయం గుర్తొచ్చి నోటి తడారింది లేచి నీళ్లు తాగిపండుకుండు.

తెల్లారి రాలేదు శివ. లంచ్‌టైమ్ కావస్తుంది రాలేదు. రాజమ్మకు బిపి పెరిగింది. ఎదమీద చేయివుంచి దడ పెరిగింది. నాలుగు గంటలకు శివ, రాధిక వచ్చి వరండాలో నిలుచున్నరు.

''అమ్మా ఈ అమ్మాయి పేరు రాధిక, నా క్లాస్‌మేట్'' అని తల్లికి పరిచయం చేశాడు. అమ్మాయి వంగి కాళ్లకు దండం పెట్టింది. రాజమ్మ వెనకకు జరిగింది. తండ్రి బెడ్‌రూం లోపల పడుకుని వున్నాడు.

''అమ్మాయి బాగానేవుంది. మంచి ఈడుజోడు. ఏకులమైతే ఏంది?నేను వొప్పుకుంటకాని ఆయన ఒప్పుకుంటడా? వొప్పుకోవాలి లేకపోతే ఆ మిలటరీ వానితో ఎవడు పెట్టుకోవాలి'' అనకుంటు కొడుకుని లేవనెత్తి ఎదమీద వాల్చుకుంది. కొడుకు కన్నీళ్లు చల్లగా తగలగానే తలను పైకెత్తి ''ఏడుస్తున్నవా నాన్న'' అంటూ కన్నీళ్లు తుడిచింది.

ఇంట్లో నుండి బయటికి వస్తూ రాంరెడ్డి ''ఇగ నేనేనా మధ్యన వున్నది'' అన్నడు. రాజమ్మ గజ్జున వణుకుతూ పక్కకు జరిగింది.

''నా నిర్ణయంలో ఏ మార్పులేదు. నీవు అమ్మాయినన్న వదులుకో లేదా మమ్ములన్న వదులుకో''అన్నడు కనుగుడ్లు పెద్దవిగా చేస్తూ.

''అంకుల్ నా కోసం ఇల్లు వదలవలసిన అవసరం లేదు. నేను వెళ్ళిపోతాను'' అంది ధారలుగా కారుతున్న కన్నీళ్లతో రాధిక ''ఆ పని చేయి తల్లి'' అన్నడు రాంరెడ్డి కట్టె విరిచినట్టు.

రాధిక అక్కడినుండి కదిలింది. వెంట శివ కూడా కదులుతూ ''అమ్మా నాన్న ఫోను చేస్తా మా పెళ్ళి వచ్చి ఆశీర్వదించండి'' అంటు శివ రాధిక చేయిని తన చేతులోకి తీసుకుని బయటకు నడిచిండు.

* * *

ఫోను మోగింది. సావిత్రి ఎత్తింది.

''నేను జానకిని మాట్లాడుతున్న అక్కయ్య. మీ ఇంటికి పేరంటానికి రావాలనుకుంటున్నం. అమెరికా అన్నయ్య, వదినమ్మ ఉన్నరు కదా''

'' ఉన్నరు రండి''

''అమ్మాయి పెళ్లి అయిందంట చెప్పనన్న చెప్పలేదు. మేమేమో దగ్గరకావాలనుకుంటుంటే'' అంది జానకి

''అనుకోకుండా తొందరగా జరిగిపోయింది. మీరొస్తున్నరు కదా. వచ్చినంక అన్నీ చెపుతూ''

''చల్లకొచ్చి ముంత దాచడమెందుకు. మా పనంతా మన పూజితను మా అబ్బాయికి'' అని ఆగింది జానకి.

''మీరైతే రండి మాట్లాడుకుందాం'' అంటూ ఫోను పెట్టేసిందో లేదో వార్త ఇల్లంత పాకింది. దేవకి కాబోయే అల్లుని గురించి ఆరా తీస్తూనే వుంది. విషయం చందర్‌రావును తాకింది. గోపాల్‌రావుతో చర్చించాడు.

''అమ్మా అబ్బాయి గురించి నాకు తెలుసులే. రోజు చూస్తూనే వున్నం'' అంది పూజిత నవ్వుతూ.

''అంటే దృష్టిపడ్డదన్న మాట అవునులే ఏ వయస్సు ఆ చూపు'' అంది రాధిక నవ్వుతు అది ఇది అనే లోపు వాళ్ళు రానేవచ్చారు.

''తెలిసిన పిల్లే ఏదో సంప్రదాయం గనుక వచ్చినం అయినా పిలవండి'' హాల్లో సోఫాలో కూర్చుని అంది జానకి.

ఈ లోపల రాధికను , శివను పరిచయం చేశారు. వారిద్దరు ఎదురుగా బొమ్మల్లా నిలుచున్నారు.

''చెప్పకుండా పెళ్లి చేసుకున్నరు. మీకు ఏదో శిక్ష ఏమిటో తెలుసా తొందరగా మీ కడుపు పండుతది'' అంది జానకి. 'తెలుసున్నట్టు చూసారు' ఇద్దరు.

''వీరు మావారు. ఇంజనీరు, ఇంటిగేటుకు బోర్డు చూసే వుంటరు. మాబాబు రవివర్మ ఇంగ్లీష్ పిజి చేసి పిహెచ్‌డి చేస్తున్నపుడు'' అంది జానకి.

కాసేపు నిశ్శబ్దం. కాని అందరి పెదాలపై చిరునవ్వు, ఒకరినొకరు నచ్చినట్టు వాళ్ల చూపులు చెప్పినయి.

''మా పూజిత నచ్చిందా అన్నయ్య'' అడిగింది రాధిక. తలాడించాడు, ''తలాడిస్తే ఎట్లా నోటితో చెప్పండి'' అన్నడు శ్రీధర్.

''నచ్చింది'' అన్నడు రవివర్మ.

''మరి మీ అమ్మాయిని చెప్పమనండి'' అంది అబ్బాయి వదిన. 'అవును' కదా అన్నట్టు చూసింది జానకి. చెప్పొద్దు మరీ అన్నట్టు చూసింది రాధిక. పూజిత అబ్బాయివైపు చూసి తల దించుకుంది. దించిన తలను, నచ్చిందు అన్నట్టు చూసిందు.

మొన్న వాళ్లింట్లో ఫంక్షన్‌కు వెళ్ళామా, అప్పుడు నాతో అన్నీ విషయాలు ఆరా తీసాడు. అప్పుడు నాతో అన్నీ విషయాలు ఆరా తీశాడు తెలుసా?'' మీరేమో నన్ను లెక్క చేయరు'' అనగానే అందరు నవ్వారు.

''ఇక పెట్టిపోతలు మీ ఇష్టం. పెళ్ళిమాత్రం గణంగా జరగాలి. మా ఇంట్లో ఆఖరి పెళ్ళి'' అంటూ సావిత్రి వైపు, దేవకి వైపు చూసి చివరన తన భర్తవైపు చూస్తూ ''అడిగి ఎందుకు తగ్గించుకోవాలి'' అంది జానకి.

''సరేనమ్మా మా తరుపున అంతా మా సావిత్రే చూసుకుంటుంది. ఏమంటావు దేవకి'' అంటూ భార్యవైపు చూసిందు చందర్‌రావు.

''ఆడబిడ్డ అర్ధమొగుడు అనే సామెత వుండనే వుండే'' అని ఆమె అనగానే అంతే కదా అన్నట్లు తలాడించింది దేవకి.

రాధిక అందరికి స్వీట్స్ ఇచ్చింది. శివుడు కూల్‌డ్రింక్స్ అందించిండు. ఈ లోపు భోజన వేళయింది.

★